# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 20 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 20-4 -2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## భావోద్వేగానికి గురైన హరీష్ రావు

నాన్న లేకున్నా..అమ్మ కష్టపడి చదివిస్తోంది
అమ్మకోసం ఇకనుంచి మంచిగా చదువుకుంటా
కన్నీళ్లు పెట్టించిన చిన్నారి సాత్విక ప్రసంగం

సిద్దిపేట,ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ముక్కుపచ్చలారని ఓ చిన్నారి కథ విని మాజీ మంత్రి హరీశ్‌రావు భావోద్వేగానికి లోనయ్యారు. తండ్రి చనిపోయినా కష్టపడి చదువుతున్న ఆ చిన్నారి కథ విని కన్నీళ్లు పెట్టుకున్నారు. సిద్దిపేటలో స్కూల్ విద్యార్థులకు 'భద్రంగా ఉండాలి.. భవిష్యత్‌లో ఎదగాలి' అనే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఓ చిన్నారి మాట్లాడుతూ.. నా పేరు సాత్విక.. నేను ఇక్కడికి రావడానికి మా అమ్మే కారణం.. నేను సెకండ్ క్లాస్‌లో ఉన్నప్పుడు మా నాన్న చనిపోయాడు. అప్పటినుంచి

-మిగతా 2 లో



## ఈనెల 22న ఇంటర్ ఫలితాలు..

- ఒకేసారి మొదటి సంవత్సరం, సెకండియర్ ఫలితాలు
- ఫలితాలు విడుదల చేయనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్ ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఈ నెల 22న ఇంటర్ ఫలితాలు వెలువడనున్నాయి. మొదటి సంవత్సరం, సెకండియర్ ఫలితాలను ఒకేసారి ప్రకటించనున్నట్లు ఇంటర్ బోర్డు ప్రకటించింది. మంగళవారం (ఏప్రిల్ 22) మధ్యాహ్నం 12 గంటలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫలితాలను విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. విద్యార్థులు ఇంటర్మీడియట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్

-మిగతా 2 లో



## మరోమారు హైడ్రా దూకుడు

ఏపీ ఎమ్మెల్యే ఫామ్‌హౌజ్ కూల్చివేత
మియాపూర్‌లోనూ ఆక్రమణల తొలగింపు

హైదరాబాద్, ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)
హైడ్రా మరోమారు దూకుడు పెంచింది.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతోంది. ఆక్రమణలకు పాల్పడింది ఎవరన్నది చూడకుండా కూల్చివేతలే టార్గెట్ గా వెళ్తున్న హైడ్రా ఇప్పుడు ఏపీ టీడీపీ

-మిగతా 2 లో



### అభివృద్ధిలో ప్రపంచంతోనే

# తెలంగాణ పోటీ

## ఢిల్లీ పరిస్థితులు చూసి గుణపాఠం తెచ్చుకోవాలి

- మూసీరివర్ ఫ్రంట్ అభివృద్ధికి కొందరు అడ్డు
- జపాన్ తెలుగు సమాఖ్య సదస్సులో సీఎం రేవంత్

హైదరాబాద్ ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)
అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్.. శనివారం జపాన్ తెలుగు సమాఖ్య కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధిలో జపాన్‌లోని తెలుగు

-మిగతా 2 లో

## చర్యలు అందరిపైనా..తనపైనేనా




### మరోమారు స్మితా సబర్వాల్ పోస్ట్

హైదరాబాద్ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)
తెలంగాణ రాష్ట్రంలో కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత

-మిగతా 2 లో

### గుజరాత్‌లో బీజేపీని

# ఓడించి తీరుతాం



- కొత్త నాయకత్వాన్ని తీసుకుని వస్తాం
- మా వ్యూహాలు మాకున్నాయి: రాహుల్

అహ్మదాబాద్, ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)
రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, బీజేపీని ఓడించగలిగే సత్తా ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని, గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ నైతిక్థసైర్యం కోల్పోయినట్టు కనిపిస్తున్నప్పటికీ రాష్ట్రంలో బీజేపీని ఓడిస్తామని పార్టీ సీనియర్ నేత,లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. గుజరాత్‌కు చెందిన ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ...ఆర్ఎస్ఎస్, బీజేపీని ఒక్క కాంగ్రెస్ మాత్రమే ఓడించగలదనే విషయం ప్రజలకు తెలుసునన్నారు. కాంగ్రెస్‌లో అంతర్గత మార్పులు చేపట్టాల్సిన

-మిగతా 2 లో



## తెలంగానలో రెండ్రోజులు వర్షాలు

ఉరుములు, మెరుపులతో పడే ఛాన్స్

హైదరాబాద్,
తెలంగాణలో రానున్న రెండు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ శనివారం హెచ్చరించింది. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో మధ్యాహ్నం 2 గంటల తర్వాత వాతావరణంలో అకస్మాత్తుగా మార్పులు చోటు- చేసుకోనున్నట్లు- తెలిపింది. ఈ నేపథ్యంలో

-మిగతా 2 లో



### తిరుమల పవిత్రతను


# కాపాడండి

- చెత్తా చెదారంతో అపవిత్రం చేయవద్దు
- ప్లాస్టిక్ వాడకం నిషేధాన్ని పాటించాలి
- స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమల కార్యక్రమంలో అదనపు ఇవో

తిరుమల,ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
పవిత్ర పుణ్య క్షేత్రమైన తిరుమలలో భక్తులు తాము ప్రయాణం చేసే వాహనాల నుండి రోడ్లపై చెత్తను విసరడం మానుకోవాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమలలో భాగంగా

-మిగతా 2 లో

## అఫ్ఘానిస్థాన్‌లో మరోసారి భూకంపం..



### -భారత్‌లోనూ ప్రకంపనలు

అఫ్ఘానిస్థాన్ ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)
అఫ్ఘానిస్థాన్ లో మరోసారి భూకంపం సంభవించింది. శనివారం మధ్యాహ్నం 12:17 గంటల సమయంలో భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 5.8గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. అఫ్ఘానిస్థాన్ తజికిస్థాన్ సరిహద్దుల్లో (భూమికి 130 కిలోమీటర్ల లోతులో భూకంపం

-మిగతా 2 లో

## ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగాలి



### కలెక్టర్లకు మంత్రి ఉత్తమ్ సూచన

హైదరాబాద్, ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ధాన్యం కొనుగోళ్లను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి కొనుగోళ్లను పర్యవేక్షించాలన్నారు. వివిధ జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పౌరసరఫరాలశాఖ ముఖ్య అధికారులతోనూ

-మిగతా 2 లో

# అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ

(మొదటి తరువాయి)

వారు భాగం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో ప్రగతి సాధించామని.. రాష్ట్రంలో త్వరలోనే డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. టోక్యోలో రివర్ ఫ్రంట్‌ను పరిశీలించామన్నారు. మూసీనది ప్రక్షాళనకు కొందరు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఢిల్లీ పరిస్థితి చూసి మనం గుణపాఠం నేర్చుకోవాలన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఆర్‌ఆర్‌ఆర్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని.. ప్రపంచంతో పోటీ-పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ-, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకం. తెలంగాణకు పెట్టుబడులు రావాలి.. పరిశ్రమలు పెరగాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరం. మీ తోడ్పాటు-తో ప్రపంచంతోనే మనం పోటీ- పడొచ్చు. ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండి. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం మీకు తెలుసని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

# తెలంగాణలో రెండ్రోజులు వర్షాలు



(మొదటి తరువాయి)

ఈదురుగాలులు, వడగండ్ల వానలు కూడా కురిసే అవకాశముందని పేర్కొంది. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. ఇక హైదరాబాద్ నగరంలో, నిన్నటితో పోలిస్తే నేడు వర్ష తీవ్రత కొంత తక్కువగానే ఉంటు-ందని 'తెలంగాణ వెదర్ మ్యాన్' అంచనా వేశారు. అయితే నగర పరిధిలోని ఘట్‌కేసర్, కీసర, దమ్మాయిగూడ ప్రాంతాల్లో ఉరుములతో కూడిన వర్షం పడే అవకాశముందని తెలిపారు. కాప్రా, సైనిక్‌పురి, నాచారం, మల్లాపూర్, ఈసీఐఎల్, చెర్లపల్లి, నారపల్లి, బోడుప్పల్, నేరేడ్‌మెట్, యాప్రాల్ వంటి ప్రాంతాల్లో వచ్చే రెండు గంటల్లో వర్ష ప్రభావం కనిపించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

# ఈనెల 22న ఇంటర్ ఫలితాలు..

(మొదటి తరువాయి)

tsbie.cgg.gov.in లేదా results.cgg.gov.in లో చూసుకోవచ్చు.మార్చి 5 నుంచి 25 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 1532 పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 9,96,971 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 4.88 లక్షల మంది ఫస్టియర్ విద్యార్థులు ఉండగా, 5 లక్షలకుపైగా సెకండియర్ విద్యార్థులు ఉన్నారు. మార్చి 18 నుంచి సమాధాన పత్రాల మూల్యాంకనం చేశారు.

# మరోమారు హైడ్రా దూకుడు

(మొదటి తరువాయి)

ఎమ్మెల్యేకు భారీ షాక్ ఇచ్చింది. ఏపీలోని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు చెందిన ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. శనివారం కొండాపూర్ లోని సర్వే నంబర్ 79లో ఉన్న ఎమ్మెల్యే ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. ప్రభుత్వ స్థలం ఆక్రమించి ఫామ్ హౌస్ తో పాటు ఆఫీస్ నిర్మించినట్లు అధికారులు తెలిపారు. సుప్రీం కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ నిర్మాణాలు చేపట్టారని..సర్వే నెంబర్ 79 లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు అధికారులు. ఇకపోతే అక్రమ కట్టడాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మియాపూర్ వరల్డ్ వన్ స్కూల్ వెనుక ఉన్న అక్రమ నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేస్తోంది. షెడ్లను జెసిబిల సహాయంతో కూల్చివేసింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగాయి. గతంలో సంబంధిత వ్యాపారులకు నోటీసులు ఇచ్చిన స్పందించకపోవడంతో అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలోనే తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని సర్వే నెంబర్ 213, 214 ,215 ,216 లో స్కూప్స్ ఐస్ క్రీమ్ కంపెనీ రోడ్డుకు అడ్డంగా నిర్మించిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో శ్రీరంగపురం కాలనీ, సుందరయ్య కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ లతో పాటు- సుమారు 7, 8 కాలనీ స్థానికులు హైడ్రా అధికారుల పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. రహదారి కబ్జా చేసి చుట్టూ కొంతమంది వ్యక్తులు ప్రహరీ గోడ నిర్మించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డామని వాపోయారు. అక్రమ కట్టడాలపై ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకున్న నాధుడే లేదని.. కానీ, ముత్యాలమ్మ అనే మహిళ ఒంటరి పోరాటం చేస్తూ హైడ్రాకు ఇచ్చిన ఫిర్యాదుతో హైడ్రాధికారులు స్పందించి అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేయడం సంతోషంగా ఉందన్నారు. సమస్యను పరిష్కరించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి బాధిత కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గుజరాత్‌లో బీజేపీని ఓడించి తీరుతాం

(మొదటి తరువాయి)



అవసరాన్ని తాము గుర్తించామని చెప్పారు. దీనిపై జిల్లాలకు చెందిన సీనియర్ నేతలను తాను కలుసుకున్నానని, చక్కటి చర్చలు జరిగాయని తెలిపారు. పార్టీలోని అంతర్గత సవాళ్లను పరిష్కరించేందుకు రాష్ట్రంలో కొత్త నాయకత్వాన్ని పరిచయం చేస్తామని చెప్పారు. ఇటీవల రాహుల్ గాంధీ మోడాసాలో జరిగిన కాంగ్రెస్ జిల్లా కార్యకర్తల సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఇదే విషయం స్పష్టం చేశారు. పార్టీ వ్యూహాలను వివరిస్తూ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గుజరాత్‌లో పార్టీని పునర్వ్యవస్థీకరించేందుకు తీసుకుంటున్న చర్యలను రాహుల్ ప్రస్తావిస్తూ, దీనిపై చాలా నెలలుగా పార్టీ సీనియర్ నేతలు, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న పోరాటం కేవలం రాజకీయం పోరాటం కాదని, సైద్ధాంతిక పోరాటమని అన్నారు. నాయకుల మధ్య పోటీ వినాశకరమని, నిర్మాణత్మకం కాదని నేతలు తనకు చెప్పారని అన్నారు. పార్టీలో నాయకత్వ సవాళ్లను గురించి మాట్లాడుతూ, గుర్రాలలో రెండు రకాలు ఉంటాయని, ఒకటి రేసులకు ఉద్దేశించినవని, రెండో రకం పెళ్లిళ్లకు ఉద్దేశించినవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కొన్నిసార్లు వెడ్డింగ్ హార్స్‌లను రేసులకు, రేసింగ్ హార్స్‌లను పెళ్లిళ్లకు పంపుతున్నట్టు నాయకులు తన దృష్టికి తెచ్చారని చెప్పారు. సరైన నేతలకు సరైన బాధ్యతలు అప్పగించాల్సిన అవసరం ఉందని రాహుల్ అన్నారు.

# భావోద్వేగానికి గురైన హరీష్ రావు

(మొదటి తరువాయి)

మా అమ్మే నన్ను మంచిగా చూసుకుంటుంది. కానీ నేనే ఊరికే తిడుతుండేదాన్ని. నేను ఇప్పటినుంచి మా మమ్మీని మంచిగా చూసుకుంటాను. మా మమ్మీకి మంచి పేరు తీసుకువస్తాను. ధన్యవాదాలు అని ఆ చిన్నారి వలవలా ఏడ్చేసింది. ఇక ఆ చిన్నారి చెప్పిన మాటలకు.. హరీశ్‌రావు కూడా కన్నీరు పెట్టుకున్నారు. సాత్వికను దగ్గరకు చేరదీసి ఏడ్వొద్దని చెప్పారు. తన పక్కన కూర్చోబెట్టుకుని ఆ పాపను ఓదార్చారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. అమ్మనాన్నల గౌరవాన్ని తమకు అర్థమయ్యేట్టు- చెప్పి, వాళ్ల విలువ తెలిసేటట్టు- చెప్పి, మనందరికి కళ్లు తెరిపించినటువంటి పిల్లలను చప్పట్లతో అభినందించాలి. ఈ పిల్లల బాధలు విని ప్రతి ఒక్కరూ రియలైజ్ కావాలి. తల్లిదండ్రుల విలువ ఏంటో అర్థమైందని అనుకుంటున్నా.. ఐ లవ్ మై పేరెంట్స్, ఐ లవ్ మై టీచర్స్ అని ప్రామిస్ చేయండి.. జీవితాంతం తల్లిదండ్రులు, టీచర్లను ప్రేమించాలి. అమ్మ కంటే మంచి కోరుకునే వారు ఈ భూమ్మీద ఎవరూ ఉండరు. ఫోన్లు చూస్తూ టైమ్ వేస్ట్ చేయొద్దు. అమ్మ మాట వినండి.. గౌరవించండి.. ఇవాళ్టి నుంచి మీ అందరిలో మార్పు వస్తుందని ఆశిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# తిరుమల పవిత్రతను కాపాడండి

(మొదటి తరువాయి)

శనివారం ఉదయం మొదటి ఘాట్ రోడ్ లోని కుంకాల పాయింట్ వద్ద ఆయన సిబ్బందితో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నప్పటికీ వాహనదారులు ప్లాస్టిక్ కవర్లు, తిను బండారాలు, వాటర్ బాటిళ్లను తీసుకొచ్చి రోడ్ల పక్కన విసిరి వేస్తున్నారని చెప్పారు. దీంతో కొంతకాలంగా పెద్ద ఎత్తున చెత్త పోగయ్యిందని తెలిపారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమలలో భాగంగా మొదటి ఘాట్ రోడ్డులో ఈ చెత్తను తొలగించాలని నిర్ణయించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో 400 మంది టీటీడీ సిబ్బందితో పాటు- పోలీసులు, తిరుమల స్థానికులు స్వచ్ఛందంగా వచ్చి ఈ కార్యక్రమంలో భాగమయ్యారని చెప్పారు. చెత్తను శుభ్రం చేయడంతో పాటు భవిష్యత్తులో రోడ్డుపై చెత్త విసరకుండా డస్ట్ బిన్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తులందరూ ఆ డస్ట్ బిన్ లలో చెత్త వేయాలి తప్ప వాహనంలో ప్రయాణిస్తూ రోడ్డుపై చెత్త విసరడం మంచి పద్ధతి కాదని అన్నారు. తిరుమలను పరిశుభ్రంగా ఉంచేందుకు 6వేల మంది సిబ్బంది నిరంతరాయంగా కృషి చేస్తున్నారని, వారి కృషిని, తిరుమల పవిత్రతను దృష్టిలో ఉంచుకుని వాహనాల నుండి బయటకు చెత్త విసరడం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. భక్తులందరూ ఈ విషయాన్ని గుర్తుంచుకుని, స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమల కార్యక్రమానికి సహకరించాలని కోరారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా దిగువ ఘాట్ మార్గంలో ఎనిమిది ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెత్త తొలిగించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఈ సత్యనారాయణ, డిప్యూటీ ఈవో రాజేంద్ర, గార్డెన్ డిప్యూటీ- డైరెక్టర్ శ్రీనివాసులు, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, వీజీవోలు సురేంద్ర, సదాలక్ష్మి, ఇతర పోలీసు అధికారులు, పలు శ్రీవారి సేవకులు, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

# చర్యలుఅందరిపైనా.. తనపైనేనా


(మొదటి తరువాయి)



వ్యక్తమవుతోంది. ఈ విషయంలో ప్రభుత్వం తీరును ప్రతిపక్ష పార్టీలు సహా పలువురు ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు ఎండగడుతున్నారు. ఈ వ్యవహారంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ కు తెలంగాణ పోలీసులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. పోలీసులు పంపిన నోటీసులపై స్మితా సబర్వాల్ తాజాగా స్పందించారు. గచ్చిబౌలి పోలీసులకు తాను పూర్తిగా సహకరించినట్లు- చెప్పారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా పోలీసులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చినట్లు- తెలిపారు. ఆ పోస్టును తాను రీపోస్టు చేసినట్లే 2 వేల మంది షేర్ చేసినట్లు పేర్కొన్నారు. వాళ్లందరిపైనా ఇలాంటి చర్య తీసుకుంటారా..? చట్టం అందరికీ సమానమా.. ? ఎంపిక చేసిన వారినే టార్గెట్ చేస్తున్నారా.. అని ప్రశ్నించారు. దీనిపై స్పష్టత కోరినట్లు- స్మితా సబర్వాల్ తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి మార్చి 31న 'హాయ్ హైదరాబాద్' అనే ట్విట్టర్ హ్యాండిల్ నుంచి పోస్ట్ చేసిన గిబ్లి తరహాలో ఉన్న ఇమేజ్‌ని స్మితా సబర్వాల్ రీటీవట్ చేశారు. సేవ్ హైదరాబాద్, సేవ్ హెచ్‌సీయూ బయోడైవర్సిటీ- అని పేర్కొన్నారు. ఆ పోస్టులో మష్రూమ్ రాక్ ఎదుట భారీ సంఖ్యలో బుల్డోజర్లు మోహరించగా, బుల్డోజర్లకు ఎదురుగా నెమలి, జింకలు ఉన్నాయి. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు ఇది ఫేక్ ఫొటో అంటూ అభియోగాలు మోపారు. ఈ మేరకు బీఎన్ఎస్ 179 సెక్షన్ కింద స్మితా సబర్వాల్‌కు పోలీసులు నోటీ-సులు పంపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే పలువురికి నోటీసులు జారీ చేసిన పోలీసులు విచారణకు పిలుస్తున్నారు.

# అఫ్ఘానిస్థాన్‌లో మరోసారి భూకంపం..

(మొదటి తరువాయి)



కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. ఈ భూ ప్రకంపనలతో భవనాలు ఊగిపోయాయి. దీంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ ప్రకంపనల ధాటికి భారత్‌లోనూ భూమి కంపించింది. కశ్మీర్ , ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. కాగా, అఫ్ఘాన్‌లో వచ్చిన భూకంపానికి సంబంధించిన ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. మరోవైపు అఫ్ఘానిస్థాన్‌లో మూడు రోజుల వ్యవధిలోనే భూమి కంపించడం ఇది రెండోసారి. ఈనెల 16వ తేదీన కూడా అక్కడ ప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేలుపై 5.9 తీవ్రతతో బుధవారం తెల్లవారుజామున భూమి కంపించింది. బాగ్లాన్ నగరానికి 164 కిలోమీటర్ల దూరంలో 121 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. ఇప్పుడు అదే తీవ్రతతో మరోసారి భూమి కంపించడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

# ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగాలి



(మొదటి తరువాయి)

సమీక్షించారు. ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీశారు. ఈ ఏడాది యాసంగిలో రికార్డు స్థాయిలో 127.50 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. వానకాలం, యాసంగి కలిపి 281 లక్షల టన్నుల దిగుబడి వచ్చే అవకాశముంది. అందుకు అనుగుణంగా కొనుగోలు కోసం అధికారులు ఏర్పాట్లు- చేసుకోవాలని ఉత్తమ్ సూచించారు. ఎక్కడా సమస్యలు రాకుండా అధికారులను అప్రమత్తం చేయాలన్నారు.

# కొండారెడ్డిపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం






**వంగూరు, ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వంగూరు మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో శంకర నేత్రాలయ (ఎం ఈ ఎస్ యు) హైదరాబాద్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈనెల 19వ తేదీ నుంచి 26వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ శిబిరం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తల్లిదండ్రులు ఎనుముల నరసింహారెడ్డి, రామచంద్రమ్మ జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరం ద్వారా వంగూరు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వైద్య సేవలను పొందవచ్చు. పేషెంట్లకు వారం రోజులపాటు ఉచిత భోజన వసతి కూడా అందుబాటులో ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కెవిఎన్ రెడ్డి తెలిపారు. ఈ శిబిరాన్ని ఎనుముల కృష్ణారెడ్డి ప్రారంభించి, సుంకి రెడ్డి, రెడ్డి రాఘవేందర్ రెడ్డితో కలిసి సందర్శించారు. కంటి శుక్లాల సమస్య ఉన్నవారికి ఉచిత సర్జరీతో పాటు కంటి అద్దాలు కూడా పంపిణీ చేశారు. పరిసర ప్రాంత ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎనుముల వేమారెడ్డి, బొజ్జ వెంకట్ రెడ్డి, ఎనుముల లాల్ రెడ్డి, లాల్ యాదవ్, రాఘవేందర్ యాదవ్, వంశీ, అనిల్, కొండ్రెడ్డి తదితరులు పాల్గొన్నారు. శిబిరం ప్రజల నుండి విశేష స్పందనను పొందింది.

## జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శిగా రాముల్ యాదవ్




**చారకొండ, ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చారకొండ మండల పరిధిలోని జూపల్లి గ్రామస్తుడు యాదవుల హక్కుల కోసం గత 15 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న రాములు యాదవ్ సేవలను గుర్తించి జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేశారు. ఈ ఘనతను జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్, ఎంపీ ఆర్ కృష్ణయ్య, అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో అందించారు. రాములు యాదవ్ మాట్లాడుతూ, రాష్ట్ర నాయకులు తనపై ఉంచిన బాధ్యతను గౌరవంగా స్వీకరించి, రాష్ట్ర కార్యదర్శిగా తన సేవలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తన ఎంపికకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం యాదవుల హక్కుల కోసం పోరాటం చేస్తున్న వారికి ప్రేరణగా నిలిచింది. రాములు యాదవ్ సేవలు యాదవ సమాజానికి మరింత శక్తి, ప్రోత్సాహం అందించనున్నాయి.

## మండ్లీ రాములు కుటుంబానికి కాంగ్రెస్ నేతల పరామర్శ




**ఆమనగల్, ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్ మండలంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మండ్లీ రాములు తల్లి ఇటీవల మరణించిన విషయం తెలిసిన తర్వాత, నాగర్ కర్నూల్ జిల్లా పార్లమెంట్ సభ్యులు ఎంపీ డాక్టర్ మల్లు రవి, రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్, మండ్లీ రాములు స్వగ్రామం శంకర్ కొండకు విచ్చేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందిస్తూ, వారి బాధను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తెల్లమల్ల జగన్, మున్సిపల్ అధ్యక్షులు పసుపుల మానయ్య, సీనియర్ నాయకుడు గుర్రం కేశవులు, పోలేపల్లి మాజీ ఎంపీటీసీ కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# ఊసరవెల్లిగా మారుతున్న బంధాలు- విలువల బంధాలను మళ్లీ నిర్మిద్దాం

నేటి కాలంలో మనం కలుసుకునే ప్రతి దుఃఖకర వార్త వెనకా, విడిపోయిన కుటుంబాల కథనమే కనిపిస్తోంది. వృద్ధులే ఒంటరిగా, పిల్లలే గారాబం లేకుండా, దాంపత్యమే స్పష్టతలేని సంబందంగా మారిపోతున్న ఈ పరిస్థితుల వెనక, ఒక ప్రధాన కారణం ి ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు గండి పడటం. ఒకప్పుడు పెద్దల పునాదులపై నిలిచిన భారతీయ కుటుంబం, ఇప్పుడు చిన్న కంటైనర్లో ప్యాక్ అయ్యే "న్యూక్లియర్ ఫ్యామిలీ"గా మారిపోయింది. ఒక తరం అనుభవాన్ని మరిచిపోతూ, మౌలిక సంబంధాల సూత్రాన్ని విస్మరిస్తూ, మనం అభివృద్ధి పేరిట సంస్కారాన్ని త్యజిస్తున్నాం.



**పెద్దల విలువే పెనుమార్పుకు చిహ్నం**

గతంలో ప్రతి ఇంట్లోనూ తాతయ్య, అమ్మమ్మలు ఒక నీతి పాఠశాలలాగా ఉండేవారు. పిల్లలకు మంచి చెడు తేడా చూపిస్తూ, బాధ్యతలతో బతకడాన్ని నేర్పించే దివ్యనేతృత్వం వారిది. కుటుంబంలోని ప్రతి వ్యక్తి ప్రేమ, భయభక్తి, అభిమానం అనే విలువల బంధంతో ముడిపడి ఉండేవారు. ఒకరి తప్పు అన్నివైపులా మార్గనిర్దేశం అయ్యేది, ఒకరి బాధ అన్నింటినీ తాకేది. అదే ఉమ్మడి కుటుంబ శక్తి.

**స్వేచ్ఛ పేరిట సమూహాన్ని కోల్పోయిన దశ**

ఈనాడు యువ జంటలు 'స్వేచ్ఛ' అనే నినాదంతో పల్లెల్లోని కుటుంబ కట్టుదిట్టుదనాన్ని వదిలి, పట్టణాల్లోని అద్దె ఇళ్లను శాశ్వత నివాసాలుగా మార్చుకుంటున్నారు. అయినా ఆ స్వేచ్ఛలో శాంతి లేదు, ఆ స్థలంలో స్థిరత లేదు.
వాడు ఉద్యోగంలో ఒత్తిడిలో ఉన్నాడు.
ఆమె బాధ్యతల్లో ఒంటరిగా పోరాడుతోంది.
పిల్లలు విలువలు తెలియని ప్రపంచంలో పెరుగుతున్నారు.
ఇది అభివృద్ధి కాదు –ఒంటరితనం.
ఇది గమ్యం కాదు –అపశ్రుతి.

**కుటుంబం అనేది మూలం – మూలం కోల్పోతే పునాది లేదు**

ప్రతి దుఃఖకర ఘటన వెనక, ఒక గమ్మత్తైన చిన్న సంబంధం విరగడం కనిపిస్తోంది. అన్నదమ్ముల మధ్య అసహనం, మేనమామ మేనల్లుడి మధ్య సంబంధాలే లేని పరిస్థితి, అత్తమామల్ని భారంగా భావించే కోణం ఇవన్నీ విడిపోయిన విలువల కోణాలు. పిల్లల మనసుల్లో బంధాల పునాది లేకపోతే, వారు ఎదిగే కొద్దీ ప్రేమ అనే భావన కేవలం లైక్‌లతోనే మిగిలిపోతుంది. భక్తి నటనగా మారిపోతుంది. అభిమానం అవసరానుసారంగా మారిపోతుంది. మనుషులు మనుషుల మధ్య బంధం కాకుండా, అవసరాల మధ్య ఒప్పందంగా మిగిలిపోతారు.

**మళ్లీ మన మూలాలను గుర్తించాల్సిన కాలం ఇదిలి**

పునాదులు ఎక్కడ బలంగా ఉంటాయో అక్కడే భవిష్యత్తు నిలదొక్కుకుంటుంది. ఉమ్మడి కుటుంబాలు మన మానవతా విలువలకు ధారాగతాలు. అవి కేవలం కలసి ఉండే గదులు కావు, కలసి జీవించే గుండెలు. మనం మళ్లీ ఆ బంధాలను నిర్మించాలి. పెద్దలను గౌరవించాలి. పిల్లలలో సంస్కారాన్ని నాటాలి. బంధాలకు విలువను తిరిగి ఇనుమడింప చేయాలి. ఈ సమాజం పునర్నిర్మాణానికి అవసరమైన తొలి మెట్టు –మన ఇంటిలో ఉన్న పెద్దలను ఆలయ శిఖరంలా గౌరవించడం.
బంధాల శక్తే సమాజ బలానికి మూలం.
ఉమ్మడి కుటుంబం ఒక మానవీయ మూలధనం దాన్ని తిరిగి సంపాదించుకుందాం.

వ్యాసకర్త
**చెరుకు జంగయ్య గౌడ్**



# నేడు... టిఆర్టిఎఫ్ కార్యవర్గ సమావేశం ...

**హైదరాబాద్, ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
టిఆర్టిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం 20 వ తేదీ ఆదివారం రోజున సమయం ఉదయం 10.00 గంటల నుండి రాష్ట్ర కార్యవర్గ సమావేశము జిల్లా పరిషత్ హాల్ రంగారెడ్డి జిల్లా నందు నిర్వహించబడుతుంది. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాష్ట్ర సంఘ ఆఫీస్ బేరర్స్ , జిల్లాల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు, వివిధ కమిటీల కన్వీనర్లు తప్పక హాజరు కాగలరని టిఆర్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేష్, ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డిలు ఒక ప్రకటనలో కోరారు. అదేవిధంగా రాష్ట్ర సంఘ సీనియర్ నాయకులను సవినయంగా ఇట్టి సమావేశానికి ఆహ్వానించనైనది.
ఎజెండా అంశాలు ఈ విధంగా ఉన్నాయని వారు తెలిపారు. సంతాప తీర్మానంతో సమావేశం మొదలుకానున్నదని, అధ్యక్షుల తొలి పలుకులు, ప్రధాన కార్యదర్శి కార్యక్రమముల – ఆర్థిక నివేదిక – చర్చ ఆమోదం పొందనున్నదని అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వివరించారు. సంఘ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టి బలోపేతం చేయడం లాంటి అంశాలతో పాటు, సంఘ 80 వసంతాల ఉద్యమోత్సవ నిర్వహణ పై చర్చ జరగనున్నదని వివరించారు. వేసవి సెలవుల్లో రాష్ట్ర మరియు జిల్లాస్థాయిలో కార్యకర్తల శిక్షణ శిబిరము. ముఖ్యమైన తీర్మాణములు అధ్యక్షుని అనుమతితో ఇతర అంశాలపై చర్చ జరగనున్నదని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టిఆర్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేష్, ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డిలు వివరించారు.

## విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే..

**పదవి విరమణ పొందిన ఇమ్మడి సుందరం జెర్మియా కు ఘనంగా వీడ్కోలు**



**తలకొండపల్లి, ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఉపాధ్యాయులు సమాజంలో ఎల్లప్పుడూ పూజింపబడతారని అలాంటి వృత్తిలో ఉండి ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది పదవి విరమణ పొందుతున్న ఉపాధ్యాయుల జన్మ ధన్యమని తలకొండపల్లి మండల విద్యాధికారి చాంప్లా నాయక్ అన్నారు. శనివారం తలకొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసి పదవి విరమణ పొందుతున్న శ్రీ ఇమ్మడి సుందరం జార్మియ గారిని తోటి ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా శాలువలు పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పదవికే పదవి విరమణ గాని వయసుకు కాదని ఆయన అన్నారు. పదవి విరమణ పొందిన సుందరం జార్మియా ఆయన శేష జీవితం మంచి ఆరోగ్యంతో సాగాలని భగవంతుని ప్రార్థించారు. అదేవిధంగా నిరుపేద విద్యార్థులకు ఉచితంగా చదువులు చెప్పి తోడ్పాటు అందించాలని ఆశించారు. సమాజంలో ఉపాధ్యాయుల వృత్తి చాలా పవిత్రమైనదని విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేదే తరగతి గది... ఉపాధ్యాయుడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు ఎంఈఓ పాండు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ లక్ష్మి, ఉపాధ్యాయులు విష్ణుమూర్తి, రాజేశ్వర్ రెడ్డి, క్రాంతి కుమార్, విజయశ్రీ, అభి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయులు పటేల్ రాంరెడ్డి ఆధ్వర్యంలో సొంత గ్రామం పామాపురం లో అంబలి కేంద్రం ప్రారంభం...



**కొత్తకోట, ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కొత్తకోట మండలం పామాపురం గ్రామంలో విశ్రాంత ఉపాధ్యాయులు పటేల్ రాంరెడ్డి వారి మాతపితృమూర్తులు కీర్తి శేషులు పటేల్ బుచ్చమ్మ బాలకిష్టారెడ్డి, మరియు వారి సోదరులు గ్రామ మాజీ సర్పంచ్, విశ్రాంత విఆర్ఓ కి,శేషులు పటేల్ చంద్రశేఖర్ రెడ్డి ల జ్ఞాపకార్థం ఎండాకాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు గ్రామంలో అంబలి కేంద్రం, చలివేంద్రం ప్రారంభించారు.
ఎండాకాలం అంతా నిర్విరామంగా ఈ చలివేంధ్రం ఉంటుందని రామిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తకోట ఎస్సై ఆనంద్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు జన్మనిచ్చిన తల్లి దండ్రుల మరియు సోదరుడి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం చెయ్యడం సంతోషంగా ఉందని అన్నారు. ఉత్తమ ఉపాద్యాయుడుగా ప్రశంశలు అందుకున్న రామిరెడ్డి దాతృత్వాన్ని ప్రజలు కొనియాడుతున్నారు. మంచినీటితోపాటు ఆంబలి కూడా అందిస్తున్నందుకు పామాపూర్ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొంతం వాసుదేవా రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఈశ్వరయ్య సాగర్ రవీంద్రనాథ్ రెడ్డి, గోవర్ధన్ యాదవ్, రుక్మందర్ రెడ్డి వెంకటన్న యాదవ్, ఎల్ల స్వామి సాగర్, రఫిక్, నాగరాజు, మాజీ ఎంపిటిసి సభ్యులు లక్ష్మి గోవిందు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు పంచాంగం 20/4/2025,ఆదివారం



సూర్యోదయం – సూర్యాస్తమయం
**సూర్యోదయం:** ఉదయం 6:00 AM
**సూర్యాస్తమయం:** సాయంత్రం 6:29 PM
**చంద్రోదయం** – చంద్రాస్తమయం
**చంద్రోదయం:** రాత్రి 12:08 AM
**చంద్రాస్తమయం:** మధ్యాహ్నం 12:16 PM

**తిథి**
**సప్తమి:** ఏప్రిల్ 19 సాయంత్రం 6:22 PM నుండి ఏప్రిల్ 20 సాయంత్రం 7:01 PM వరకు
**అష్టమి:** ఏప్రిల్ 20 సాయంత్రం 7:01 PM నుండి ఏప్రిల్ 21 సాయంత్రం 6:58 PM వరకు

**నక్షత్రం**
**పూర్వాషాఢ:** ఏప్రిల్ 19 ఉదయం 10:21 AM నుండి ఏప్రిల్ 20 ఉదయం 11:48 AM వరకు
**ఉత్తరాషాఢ:** ఏప్రిల్ 20 ఉదయం 11:48 AM నుండి ఏప్రిల్ 21 మధ్యాహ్నం 12:37 PM వరకు

**అశుభ సమయాలు**
**రాహుకాలం:** సాయంత్రం 4:55 PM నుండి సాయంత్రం 6:29 PM వరకు
**యమగండం:** మధ్యాహ్నం 12:15 PM నుండి మధ్యాహ్నం 1:48 PM వరకు
**దుర్ముహూర్తం:** సాయంత్రం 4:49 PM నుండి సాయంత్రం 5:39 PM వరకు
**వర్జ్యం:** రాత్రి 8:04 PM నుండి రాత్రి 9:43 PM వరకు ?

**శుభ సమయాలు**
**అభిజిత్ ముహూర్తం:** మధ్యాహ్నం 11:50 AM నుండి మధ్యాహ్నం 12:39 PM వరకు
**అమృతకాలం:** ఉదయం 6:42 AM నుండి ఉదయం 8:24 AM వరకు

# నిర్లక్ష్యం వీడి మున్సిపాలిటీ అభివృద్ధిపై దృష్టి సారించండి


**– ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**


**–కొత్తూరు మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశంలో సమస్యల పట్ల అలసత్వం ప్రదర్శించవద్దని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే**





**కొత్తూరు, ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)** : కొత్తూరు మున్సిపాలిట్ బడ్జెట్ మరియు సర్వసభ్య సమావేశం సందర్భంగా నిర్లక్ష్యం వీడి కొత్తూరు మున్సిపాలిటీ అభివృద్ధిపై దృష్టి సారించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు అధికారులను ఆదేశించారు.సర్వ సభ్య సమావేశం లో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...మున్సిపాలిటీ అభివృద్ధే ఏకైక లక్ష్యం అని పేర్కొన్నారు.పార్టీలకు అతీతంగా మున్సిపాలిటీనీ అభివృద్ధి చేసుకుందామని కోరారు. బేధాభిప్రాయాలకు తావు ఇవ్వకుండా కలిసి కట్టుగా మున్సిపాలిటీనీ అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. గతంలో కోట్లాది రూపాయల నిధులు మంజూరి అయినట్లు పేపర్ పై చూపించారు.కానీ పనులను ఆచరణలో మాత్రం పెట్టలేదు అని తెలిపారు.అందరం కలిసి కొత్తూర్ మున్సిపాలిటీనీ ఆదర్శ మున్సిపాలిటీ గా తయారు చేసుకోవటంలో భాగంగా మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ ను తయారు చేసుకుందామని పిలుపునిచ్చారు.ప్రతి మున్సిపాలిటీ సిబ్బందిని సమన్వయం చేస్తూ వార్డుల్లో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించాలని కమిషనర్ ను ఆదేశించారు.

# తాళం వేసిన పాఠశాలలో దుండగుల విధ్వంసం





**–ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం**



**ఫరూక్‌నగర్, ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)** రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండలంలోని గంట్లవెల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలపై గుర్తు తెలియని దుండగులు బీభత్సం సృష్టించారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా ఏప్రిల్ 18న ప్రభుత్వ సెలవు ఉండటంతో పాఠశాల మూసివేసి తాళం వేసి ఉంచారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకున్న దుండగులు రాత్రి సమయంలో పాఠశాలలోకి చొరబడి ఆస్తులను ధ్వంసం చేశారు. వీరు పాఠశాల గదుల తాళాలను పగలగొట్టి, ఫ్యాన్లను ధ్వంసం చేశారు. అంతేకాదు, పాఠశాలలోని ఆల్మరాలను బలవంతంగా తెరిచి అందులోని వస్తువులను చిందరవందరంగా విసిరేసి, కొన్ని విలువైన వస్తువులను ధ్వంసం చేసినట్టు తెలుస్తోంది. ఈ ఘటనపై హెడ్‌మాస్టర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించే పనిలో ఉన్నారు.

# భగత్ సింగ్ కాలనీలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం



**కల్వకుర్తి, ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని భగత్ సింగ్ కాలనీలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ అధికార ప్రతినిధి మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు ఠాగూర్ బాలాజీ సింగ్ ప్రారంభించారు. జెపి నగర్ నుండి భగత్ సింగ్ కాలనీ వరకు పాదయాత్ర చేసి, కాలనీలోని మందిరాన్ని సందర్శించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఠాగూర్ బాలాజీ సింగ్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ కార్గే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి తీసుకువెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. బిజెపి పార్టీ అనుసరిస్తున్న అరాచక పాలనను గ్రామ గ్రామాన ప్రజలకు వివరించాలని, రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న బిజెపి చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, భగత్ సింగ్ కాలనీపై తనకు ప్రత్యేక ప్రేమ ఉందని, కాలనీలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీలో వీధిలైట్లు, సిసి రోడ్లు, కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయడం జరిగింది. డ్రైనేజీ మరియు త్రాగునీటి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు కాయితి విజయకుమార్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మల్లెపల్లి జగన్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రజల నుండి విశేష స్పందనను పొందింది.

# అల్వాల్ రెడ్డి కుటుంబానికి నేతల పరామర్శ





**వెల్దండ, ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)** వెల్దండ మండల కేంద్రంలో సిమ్ముల అల్వాల్ రెడ్డి దశ దినకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఈసీ ప్రత్యేక అహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్ పాల్గొన్నారు. అల్వాల్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి బాధను పంచుకున్నారు. సిమ్ముల తిరుపతిరెడ్డితో మాట్లాడి, అల్వాల్ రెడ్డిని కోల్పోయినందుకు అధైర్యపడవద్దని ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సంజీవ్ యాదవ్, వెల్దండ యూత్ అధ్యక్షుడు మట్ట భరత్, నాగర్ కర్నూల్ జిల్లా సేవాదాల ఉపాధ్యక్షుడు కొయ్యల పుల్లయ్య, పర్వత్ రెడ్డి, ఎర్ర శీను, ఎండి రషీద్, ఎండి హమీద్, కొప్పు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటికి తప్పిన ప్రమాదం



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి పెను ప్రమాదం తప్పింది. శనివారం నాడు భూ భారతి చట్టం–2025 అవగాహన సదస్సు సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లాకు మంత్రి పొంగులేటి ఎంపీ మల్లురవి,సంపత్ కుమార్ హెలికాప్టర్ లో వచ్చారు. కలెక్టరేట్ ప్రాంగణంలో ల్యాండింగ్ చేస్తున్న సమయంలో సిగ్నల్ కోసం బుల్లెట్ ఫైర్ చేయడంతో క్రింద ఉన్న గడ్డిపై పడి అగ్ని ప్రమాదం సంభవించింది. వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమై మంటలను అదుపు చేశారు. దీంతో మంత్రికి ప్రమాదం తప్పింది పార్టీ శ్రేణులు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# పిడుగుపాటుకు 50 గొర్రెలు,మేకలు మృతి

**– పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన**
**– ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**







**రాజపేట,ఏప్రిల్ 19 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** నిన్న కురిసిన అకాల వర్షాలకు పిడుగు పడటం తో జిల్లాలోని రాజపేట మండలం రేణికుంటా గ్రామంలో రైతు బండి మల్లయ్యకు చెందిన 50 మేకలు గొర్రెలు మృతి చెందాయి. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మరణించిన మేకలు గొర్రెలను సందర్శించారు.అనంతరం రైతును ఓదార్చి, ధైర్యంగా ఉండాలని చెపుతూ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంత రావుకు ఫోన్ చేసి పాడిరైతు మల్లయ్యను అందుకోవాలని ప్రభుత్వం నుండి వచ్చే సహకారం అందిచాలన్నారు.

# ప్రజావాణి రద్దు

**– కలెక్టర్ హనుమంతరావు**



యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు

**యాదాద్రి భువనగిరి,ఏప్రిల్ 19 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ భారతి అవగాహన సదస్సులు గ్రామాలలో చేపడుతున్నందున ఈ నెల 21వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని , ఫిర్యాదులు ఇచ్చేందుకు రావద్దని తెలిపారు.

# తాగిన మైకంలో విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన లారీ డ్రైవర్



**తాడూరు, ఏప్రిల్ 19 ,ఏప్రిల్ 19 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** తాడూరు మండల పరిధిలోని యాదిరెడ్డిపల్లి గ్రామంలో తాగిన మైకంలో లారీ డ్రైవర్ అదుపు తప్పి కరెంటు స్తంభాన్ని ఢీ కొట్టిన ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో పెను ప్రమాదం తప్పడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన కారణంగా గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ పునరుద్ధరణ కోసం గ్రామస్తులు సంబంధిత అధికారులను వేడుకున్నారు. ప్రమాదం తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పర్యావరణాన్ని రక్షించే బాధ్యత విద్యార్థులదే






## ఉన్నత విద్యా మండలి చైర్మన్ పి.బాల కిష్టారెడ్డి

**కద్తాల్, ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ప్రస్తుతం భూమి మీద ప్రతి ఒక్కటి కలుషిత అవుతుందని వాటి నివారణ కోసం పర్యావరణ పరిరక్షణ చాలా అవసరమని పర్యావరణాన్ని రక్షించే బాధ్యత నవతర సైనికులు విద్యార్థులేనని ఉన్నత విద్యా మండలి చైర్మన్ పి బాల కిష్టారెడ్డి అన్నారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యూత్ లీడర్స్ కంక్లూ ఫర్ బెటర్ సెంటర్ ....యూత్ లీడర్ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి సుమారు 500 మంది యూనివర్సిటీ విద్యార్థులు భాగస్వాములై.. సుమారు వందమంది అధ్యాపకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ చైర్మన్ లీలా లక్ష్మారెడ్డి అధ్యక్షతన అన్మాస్పల్లి ఎర్త్ సెంటర్లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ ఉన్నత విద్యా మండలి చైర్మన్ పి. బాల కిష్టారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సమాజ శ్రేయస్సు కోరే ఒక అద్భుతమైనటువంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి పుడమి తల్లి సేవ చేయడానికి 15సంవత్సరాలుగా నిర్విరామంగా చేస్తున్న సేవలను కొనియాడారు. పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత అందరి పైన ఉంది ఉన్నత విద్యలో భాగంగా పర్యావరణం పైన సరైన సిలబస్ను కూర్పు చేసి ఉన్నత విద్యలో ప్రవేశపెడతామని సీజీఆర్ ఇచ్చిన సూచనలు పాటిస్తామని ఉన్నత విద్యలో ఉన్న అవకాశాలన్నీ వినియోగించుకొని పర్యావరణాన్ని కాపాడుతామని ఆయన అన్నారు. లీలా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆలోచన విధానం పైనే ఈ సమాజం ఆధారపడి ఉంటుందని అన్నారు. మన చుట్టూ ఉండే చెట్లని మాత్రమే ఎదగనివ్వాలి బయటి వంటి ఇతర దేశాలు చెట్లు ఇక్కడ ఎదగలేవు సహజమైన జైలు కరిగిపోతున్నాయి కాబట్టి సహజ సంపదను మనము కాపాడుకోవాలి అని సందేశించారు, వందేమాతరం ఫౌండేషన్ రవీందర్ మాట్లాడుతూ మనం సంపాదించుకున్న డిగ్రీలు ఆస్తి బంగారం మనకు కావలసిన సమయంలో లేనప్పుడు పర్యావరణం మనతో ఉంటుందని అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ ఫార్మర్ ఆర్టిఏ కమిషనర్ దిలీప్ రెడ్డి మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా సిజిఆర్ తో అనుబంధం ఉంది కానీ ఈరోజు యువతని చూస్తుంటే పర్యావరణాన్ని కాపాడడానికి ముందుకు వచ్చినందుకు సంతోషంగా ఉందని అన్నారు. ప్రొఫెసర్ పురుషోత్త రెడ్డి మాట్లాడుతూ పర్యావరణం కాపాడడం కోసం అందరు బాధ్యతగా తీసుకోవాలని గుర్తు చేశారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఫౌండర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ 15 సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఈ సంస్థ ఈరోజు వందల మంది యువకులతో పర్యావరణానికి నడుంబిగించినందుకు వారిని చూస్తుంటే చాలా ఆనందంగా ఉందని మనసు పులకించిపోతుందని తన ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ నవీన్ రావు, డాక్టర్ జి. ఎన్ జగన్, డాక్టర్ ప్రియ మేడం, డాక్టర్ వసంత లక్ష్మి, వివిధ పర్యావరణ వేత్తలు, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

నిజం బయటకి తీయటం కోసం, నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్ ప్రెస్ న్యూస్ సంప్రదించండి.

అన్ని వేళాల మీతో పాటు ఉంటుంది.

ఈమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.


**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

# సుపారి హత్య కేసును ఛేదించిన షాద్ నగర్ పోలీసులు

**-ఆరుగురు నిందితులలో ఒక హంతకుడు అరెస్ట్**

**-ఒక కారు మరియు మూడు సెల్ ఫోన్ స్వాధీనం**




**షాద్‌నగర్, ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిసై డబ్బులు కోల్పోయిన యువకుడు, తన స్నేహితుని సుపారీ ఇచ్చి హత్య చేయించిన ఘటన షాద్‌నగర్‌లో వెలుగులోకి వచ్చింది. ఈ కేసును పోలీసులు ఛేదించి, ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేశారు. హత్యకు ఉపయోగించిన కారు, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఏప్రిల్ 13న ఫరూక్‌నగర్ మండలంలోని లింగారెడ్డిగూడ గ్రామ శివారులో శవం కనిపించింది. మృతుడి చేతులపై "జై బాలయ్య" మరియు "బాక్స్" టాటూలు ఉండటంతో అతని గుర్తింపు కిలరి సాయి రాహుల్ (23)గా జరిగింది. అతడు నంద్యాల జిల్లా బండి ఆత్మకూర్ మండలానికి చెందినవాడు.

**స్నేహం, బెట్టింగ్, బాకీ:**

సాయి రాహుల్ తన చిన్ననాటి స్నేహితుడు వెంకటేష్‌కు ఆన్‌లైన్ క్యాసినో గేమ్‌ను పరిచయం చేశాడు. వెంకటేష్ ఆడుతూ రూ.15 లక్షలు నష్టం చుట్టేసి, ఆ తర్వాత రూ.3 లక్షలు కోల్పోయాడు. ఈ గొడవలు హత్యకు దారి తీసాయి. వెంకటేష్ తన స్నేహితులతో కలిసి సాయిని హత్య చేయాలని నిర్ణయించాడు. ఏప్రిల్ 12న రాత్రి సాయిని రోడ్డుపక్కనికి రప్పించి, కత్తులతో దాడి చేసి హత్య చేశాడు. షాద్‌నగర్ పోలీసులు టెక్నికల్ అనాలిసిస్ ఆధారంగా కేసును ఛేదించారు. అదనపు డీసీపీ కె. రామ్‌కుమార్, ఏసీపీ హుస్సేన్ నాయుడు నేతృత్వంలో దర్యాప్తు జరిగింది. నిందితుడిని ఏప్రిల్ 20న అరెస్ట్ చేశారు.

కేసు ఛేదనలో కీలక పాత్ర వహించిన పోలీసు బృందానికి అధికారులు అభినందనలు తెలుపుతూ రివార్డులు ప్రకటించారు.

# భూభారతి చట్టంపై శాంతినగర్ లో అవగాహన సదస్సు....

**అనంతగిరి, ఏప్రిల్ 19 ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

భారతి చట్టంతో రైతులకు సంబంధించి భూ ఆవిష్కృతంగా ఉన్న సమస్యలకు పరిష్కారం సులువు అవుతుందని అనంతగిరి తహసీల్దార్ హిమబిందు అన్నారు.భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఈనెల 21న (సోమవారం) అనంతగిరి మండలంలోని శాంతినగర్ గ్రామ శివారులోని గోదాం వద్ద అవగాహన సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లుగా వారు తెలిపారు.ఈ అవగాహన సదస్సుకు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్,సంబంధిత అధికారులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు.రైతులకు అతి ముఖ్యమైన సదస్సు కావున మండల పరిధిలోని రైతులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఈ సందర్భంగా వారు కోరారు.

# బిజెపి క్రియాశీల సభ్యుల సమావేశానికి హాజరైన ఆచారి



**మాడుగుల, ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

:మాడుగుల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో క్రియాశీల సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి సీనియర్ నేత, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రాధాన్యతను గుర్తుచేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశానికి చేసిన సేవలను ప్రజలకు వివరించే బాధ్యతను పార్టీ నాయకులు తీసుకోవాలని సూచించారు. ప్రతి గడప తట్టి ప్రజలతో నేరుగా కలిసే కార్యక్రమాలను చేపట్టి, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఆచారి దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో కల్వకుర్తి అసెంబ్లీ కో కన్వీనర్ గోరేటి నరసింహ, మండల అధ్యక్షుడు పెద్దయ్య యాదవ్, రాష్ట్ర మరియు నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు సూదిని శివరాం రెడ్డి, రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యుడు గౌని మల్లేష్ గౌడ్, సీనియర్ నాయకులు మట్ట వెంకటేష్, దండు శ్రీను, రామ్ కిషన్, మహాదేవ్ శర్మ, కాసుల వెంకటేష్, రవి నాయక్, నీరంజన్ గౌడ్, శ్రీశైలం, రాములు, వెంకటయ్య, జంగయ్య యాదవ్, మధు, గిరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కొరివి వీరభద్ర స్వామి దర్శనం చేసుకున్న బిజెపి నాయకులు



**మహబూబాబాద్, ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

మహబూబాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా బిజెపి రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి మరియు మహబూబాబాద్ జిల్లా సంరచన ప్రబారి నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి శ్రీ కొరివి వీరభద్ర స్వామి ఆలయాన్ని సందర్శించారు. వీరితో పాటు ఇతర బిజెపి నాయకులు భద్రకాళి మాతకు పూజలు చేసి వేద పండితుల ఆశీర్వచనం పొందారు. ఈ సందర్శన సందర్భంగా, వీరభద్ర స్వామి మరియు భద్రకాళి మాత ఆశీస్సులతో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావాలని, అలాగే ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని నాయకులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేమేందర్ రెడ్డి, మాజీ ఎంపీ శ్రీ సీతారాం నాయక్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వల్లభ్ వెంకట్, రాంచందర్ రావు, సీతయ్య, చీకటి మహేష్, శ్యామ్ సంగీత, దేవిక మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సోమవారం కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమం రద్దు

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.**



**వనపర్తి,ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 26 తేదీ వరకు జిల్లాఅధికారులు భూభారతి - 2025 చట్టంపై మండలాల్లో రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. అందువల్ల ఏప్రిల్ 21 సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శనివారం ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ మార్పును గమనించి సోమవారం నాటి ప్రజావాణికి ఫిర్యాదులతో కలెక్టరేట్ కు ఎవరు రావద్దని కోరారు.

# రైతు మహోత్సవ పోస్టర్ను విడుదల చేసిన వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి.



**హైదరాబాద్, ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఈనెల 21 నుండి 23 వరకు నిజామాబాద్ జిల్లాలో రైతు మహోత్సవం జరగనుంది. దానికి సంబంధించి పోస్టర్, కరపత్రంను ఈ రోజు బషీర్ బాగ్ లోని వ్యవసాయ కమిషనరేట్ కార్యాలయంలో డైరెక్టర్ బి. గోపి ఆవిష్కరించారు. మూడు రోజులపాటు జరిగే ఈ రైతు మహోత్సవంలో తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన రైతులు వేలాదిగా తరలి వచ్చే అవకాశం ఉందని డైరెక్టర్ గోపి తెలిపారు. వ్యవసాయ మరియు వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించి స్టాల్స్ దాదాపు 150 వరకు రైతు మహోత్సవంలో ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. రైతు మహోత్సవ వేడుకను విజయవంతం చేయాలనీ అధికారులకు సూచించారు. పోస్టర్, కరపత్ర ఆవిష్కరణలో డైరెక్టర్ బి.గోపి తోపాటు అడిషనల్ డైరెక్టర్ కే. విజయ్ కుమార్, జాయింట్ డైరెక్టర్లు బాలు, వై సుచరిత, అసిస్టెంట్ డైరెక్టర్లు మేరీ రేఖ, రత్నాకర్ పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశం కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జఫర్గఢ్ ప్రతినిధి,ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కోల ప్రశాంత్ నూతన గృహప్రవేశం కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోల ప్రశాంత్ కుటుంబ సభ్యులకు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్కడ ఉన్న మహిళలను, గ్రామస్తులను ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించారు. వారితో సరదగా కాసేపు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.


**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# రాష్ట్రంలో అకాల వర్షాలు కురుస్తున్నందున వరి ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి.






-రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని మిల్లర్లు మిల్లింగ్ చేసి ఎఫ్.సి.ఐ కి అప్పగించుకుండా దొంగతనంగా బయట అమ్ముకుంటే పి.డి.యాక్టు పెట్టాలి.
-జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**వనపర్తి,ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాష్ట్రంలో అకాల వర్షాలు కురుస్తున్నాయని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసేవిధంగా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలనీ రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వరి ధాన్యం కొనుగోలు, చౌక ధర దుకాణాల్లో సన్న రకం బియ్యం పంపిణీ పై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని మిల్లర్లు మిల్లింగ్ చేసి ఎఫ్ .సి. ఐ కి సకాలంలో అప్పగించాల్సి ఉంటుందని, అలా కాకుండా మిల్లర్లు ధాన్యాన్ని దొంగతనంగా బయట అమ్ముకుంటే పి.డి. యాక్ట్ పెట్టాలని కలెక్టర్లను సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు ఉండాలని ప్యాడి క్లీనర్లు, ఎండపెట్టే యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు, సరిపడ తూకం మిషన్లు, గన్ని బ్యాగులు, టార్ఫాలిన్ వంటి మౌలిక వసతులు అన్ని కొనుగోలు కేంద్రాల్లో ఉండేవిధంగా చూసుకోవాలని ఆదేశించారు. నిబంధన ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని వరి కోత యంత్రాలు 18- 20 ఆర్.పి.యం, బ్లోయర్ నడుస్తుండగా కోతలు వేయాలని దీనిపై హార్వెస్టర్లకు శిక్షణ ఇప్పించాలని సూచించారు. చౌక ధర దుకాణాల్లో సన్న రకం బియ్యం సరఫరా సజావుగా జరిగేవిధంగా చూడాలని సూచించారు. కొన్ని చోట్ల అన్నం ముద్దగా అవుతుందని ఫిర్యాదులు వస్తున్నాయని, బియ్యంలో 25 శాతం కంటే ఎక్కువ నూకలు ఉండటానికి వీలులేదని తెలిపారు. కలెక్టర్లు చౌక ధర దుకాణాలను సందర్శించి ర్యాండంగా పరీక్షించాలని సూచించారు. పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా కలెక్టర్లు తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహాన్ మాట్లాడుతూ కొత్తగా ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్లు, ప్యాడీ ఎండబెట్టే యంత్రాలు వంటి మౌలిక సదుపాయాలు కొనుగోలు కు అవసరమైన ప్రతిపాదనలు పంపాలని సూచించారు. బ్యాంక్ గ్యారంటీ ఇవ్వని, అగ్రిమెంట్ చేసుకోని మిల్లులకు ధాన్యం కేటాయించవద్దని, మిల్లర్లతో మాట్లాడి పాత బకాయిలు వాసులు చేసి వారితో అగ్రిమెంట్ చేసుకొని ధాన్యం కేటాయించే విధంగా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ గత 2023హ24 సీజన్ కు సంబంధించి మిల్లర్ల నుండి 72 శాతం సి.యం.ఆర్ ధాన్యం సేకరించి ఎఫ్.సి. ఐ కి అప్పగించడం జరిగిందని ధాన్యం అప్పగించాని మిల్లుల పై చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి సైతం 50 శాతం సి.యం.ఆర్ వసూలు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం 19 మిల్లులతో అగ్రిమెంట్ చేసుకోవడం జరిగినట్టు తెలిపారు. జూరాల ప్రాజెక్టు లో నీటి నిల్వలు తగ్గిపోయినందున తాగు నీటి అవసరాలకు తప్ప వ్యవసాయ సాగుకు ప్రస్తుతం నీటి విడుదల చేయలేమని, కర్నాటక రాష్ట్రంతో మాట్లాడి జూరాలకు కొంత నీటి విడుదల జరిగే విధంగా చూడాలని మంత్రిని కోరారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, పౌర సరఫరాల అధికారి విశ్వనాథ్, ఇరిగేషన్ అధికారులు, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, కో ఆపరేటివ్ అధికారి బి.రాణి తదితరులు పాల్గొన్నారు.

# మమతా బెనర్జీ పాలనపై బిజెపి నిరసన
## – రాష్ట్రపతి పాలనకు డిమాండ్



**మాడుగుల, ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మాడుగుల మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. పశ్చిమ బెంగాల్‌లో అక్రమ చొరబాట్లకు సంబంధించి తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. రోహింగ్యా చొరబాట్లు, హిందువుల ఆస్తుల ధ్వంసం, మహిళలపై దాడులు వంటి ఘటనల నేపథ్యంలో ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. కేంద్ర ఇంటలిజెన్స్ వర్గాల నివేదికల ప్రకారం, దేశంలోకి అక్రమంగా 10 కోట్ల మంది రోహింగ్యాలు చొరబడ్డారని సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న సమాచారం కలకలం రేపుతోంది. బంగ్లాదేశ్ వంటి పొరుగు దేశాల నుంచి చొరబాట్లు పెరుగుతున్నాయని, పశ్చిమ బెంగాల్‌లో ఈ చొరబాట్లకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం ఉందని బిజెపి ఆరోపించింది. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ చట్టం ద్వారా పేద ముస్లింలకు న్యాయం చేయాలని, అక్రమంగా ఇతరుల ఆస్తులను కాపాడేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించగా, ఈ చట్టానికి వ్యతిరేకంగా మమతా బెనర్జీ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని, బిజెపి నేతలు మమతా బెనర్జీ తక్షణ రాజీనామా చేయాలని, లేకపోతే రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాడుగుల బిజెపి మండల అధ్యక్షుడు పెద్దయ్య యాదవ్, నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు సూదిని శివరాం రెడ్డి, రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు గౌనీ మల్లేష్ గౌడ్, సీనియర్ నాయకులు మట్ట వెంకటేష్, దండు శ్రీను, మహాదేవ్ శర్మ, కాసుల వెంకటేష్, అసెంబ్లీ బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ మెట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్వోకు మెమొరాండం అందజేశారు.

# అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను హత్య చేయించిన భార్య

-5లక్షల 50 వేలు నగదుకారు 5సెల్ ఫోన్లుస్వాధీనం
-సాంకేతిక పరిజ్ఞానంతో కేసును చెదించిన పోలీసులు
-హత్యకేసును చేదించిన అధికారులను సిబ్బందిని అభినందించినఎస్పీ
-5 గురు నిందుతులు అరెస్ట్ రిమాండ్ కు తరలింపు
-కేసు వివరాలు వెల్లడించిన వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి ఏప్రిల్ 19 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ న్యూస్ )**
కామంతో కళ్లు మూసుకుపోయి అక్రమ సంబంధాలకు , ఇతర వ్యామోహాలకు అలవాటుపడి బార్య భర్తను, భర్త భార్యను లేదా కడుపున పుట్టిన పిల్లలను చంపుకొని నిర్దాక్షణ్యంగా కుటుంబాలను చిదిమేసుకుంటున్నారు. ఇలాంటి సంఘటనే వనపర్తి జిల్లా పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిందనీ జిల్లా ఎస్పీ శ్రీ లిరావుల గిరిధర్ అన్నారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు అతని భార్య సునీత గత కొంత కాలంగా నరేశ్ అనే మేస్త్రి దగ్గర పని చేస్తున్న క్రమంలో అక్కడే పనిచేస్తున్న శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన అరవింద్ అనే వక్తితో సునీతకు అక్రమసంబంధం ఏర్పడిందనీ, ఈ విషయం సునీత భర్తకు తెలిసి అరవింద్ ను హెచ్చరించడం జరిగిందన్నారు.
అప్పటి నుండి మృతుడు తన భార్యను ఇబ్బంది పెడుతున్నాడుఅని అందుకు పగతో సునీత తన భర్త అడ్డు తొలగించమని అరవింద్ కు చెప్పినదనీ తేదీ 18. 03.2025 నాడు సాయంత్రం అరవింద్ తన స్నేహితులు అయిన భగవంతు, గిరి ముగ్గురు అయ్యవారిపల్లిలో మద్యం తాగుతూ అరవింద్ నేను రేపు సాయంత్రం నా యొక్క స్నేహితుని కారు తీసుకొని అయ్యవారిపల్లికి వచ్చి మిమ్మల్ని ఎక్కించుకోని సూగూరుకి వెళ్ళి ఆంజనేయులు ద్వారా రవిని మద్యం త్రాగడానికని పిలిపించి ఊరి బయటకు తీసుకెళ్లి చంపాలని పథకం వేసుకున్నారని అన్నారు.

**నేరస్తుల వివరాలు**
1) ఆలకుంట అరవింద్ తండ్రి వెంకటయ్య వయస్సు: 34 సంవత్సరాలు కులం: వడ్డెర, వృత్తి:మేస్త్రీ, నివాసం: శ్రీరంగాపూర్ మండలం & గ్రామం వనపర్తి జిల్లా.
2) జూడం సునీత భర్త రవి వయస్సు: 33 సంవత్సరాలు, కులం: మాదిగ వృత్తి: కూలీ కొత్తసుగూర్ గ్రామం, పెబ్బేరు మండలం వనపర్తి జిల్లా.
3) అస్కార్ని భగవంతు తండ్రి రాముడు వయస్సు: 43 సంవత్సరాలు కులం: ఉప్పర వృత్తి: మేస్త్రి నివాసం: దేవరపల్లి గ్రామం పెబ్బేరు మండలం వనపర్తి జిల్లా.
4) పగడాల గిరి తండ్రి బయన్న వయస్సు: 22 సంవత్సరాలు కులం: ఎరుకలి, వృత్తి: కూలి నివాసం: చాగలమర్రి గ్రామం & మండలము, నంద్యాల జిల్లా.
5) మీరు డి ఆంజనేయులు తండ్రి నారాయణ వయస్సు 50 సంవత్సరాలు కులము ఉప్పర వృత్తి: మేస్త్రి నివాసము: పాతసుగూరు గ్రామము, పెబ్బేరు మండలం, వనపర్తి జిల్లా

**నేరస్తుల నుండి స్వాదీనం**
5 లక్షల 50 వేలు నగదు
ఎటియోస్ కారు
5- సెల్ ఫోన్లు. స్వాధీనం
ఈ కేసును చేధించి నేరస్తులను పట్టుకుని, వారి నుండి నగదును బంగారు వస్తువులను స్వాదీనం చేసుకోవటానికి సహకరించిన పోలీసు అధికారులు,సిబ్బంది వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు, కొత్తకోట సీఐ, రాంబాబు,పెబ్బేరు ఎస్సై, యుగంధర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్, వెంకటేశ్వర్ రెడ్డి, కానిస్టేబుళ్లు, మురళి, వెంకట్రాములు, నరసింహ, మధు, బాలరాజు, మహిళ కానిస్టేబుల్, అనిత, ఎస్పీ అభినందించి నగదు రివార్డు అందజేశారు ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, కొత్తకోట సీఐ, రాంబాబు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, పెబ్బేరు ఎస్సై, యుగంధర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.ఛ

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్

**కేసముద్రం, ఏప్రిల్ 19 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ న్యూస్ )**
మైనార్టీ టౌన్ పార్టీ అధ్యక్షులు రషీద్ ఖాన్ కూతురు పుట్టిన రోజు వేడుకలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,పీసీసీ సభ్యులు దస్రు నాయక్, అల్లం నాగేశ్వరరావు, అంబటి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి

-ఎండ తీవ్రత ఉన్న సమయంలో బయటకు రావద్దు
-పండ్ల రసాలను ఎక్కువగా తీసుకోవాలి
- వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష



మహిళా మండల సమైక్య సభ్యులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని అనూష వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

**గణపురం ఏప్రిల్ 19 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ న్యూస్ )**
: ప్రతి ఒక్కరూ బాధ్యతగా వేసవిలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఎండ తీవ్రత ఉన్న సమయంలో బయటకు రావొద్దని గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష సూచించారు. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండాకాలం లో వడ దెబ్బ తగల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఈ సందర్భంగా వివరించారు. ప్రయాణంలో వాటర్ బాటిల్స్ తీసుకొని వెళ్లాలని తరచుగా నీటిని తాగుతూ ఉండాల ని అన్నారు. సీజన్ లో దొరికే పళ్ల..పుచ్చకాయ, ఆరెంజ్, ద్రాక్ష లాంటివి తీసుకోవాలని ఇంటి దగ్గర తయారు చేసుకున్న చల్ల, నిమ్మరసం, ఓ ఆర్ ఎస్ లాంటివి తీసుకోవాలని బయట తిరిగే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వేణు, జ్యోతి మహిళా సంఘం నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# అమాయక యువతులతో వ్యభిచారం

## గుట్టురట్టు చేసిన పోలీసులు



**హైదరాబాద్, ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సికింద్రాబాద్ పరిధిలో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠా గుట్టు రట్టు అయ్యింది. రాంగోపాల్‌పేటలోని బాపుబాగ్ కాలనీలో ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాను పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. ఉద్యోగాల కోసం హైదరాబాద్ వచ్చిన అమాయక యువతులకు మాయమాటలు చెప్పి వ్యభిచారంలోకి దింపుతున్నారు. ఈక్రమంలో సమాచారం అందుకున్న పోలీసులు.. స్వప్న అనే మహిళ యువతులను వ్యభిచారంలోకి లాగుతున్నట్లు గుర్తించారు. దీంతో వ్యభిచారం నిర్వహిస్తున్న ఇంటిపై పోలీసులు దాడులు చేశారు. ముఠా నుంచి ఇద్దరు యువతులను రక్షించారు. ముఠాలోని మహమ్మద్ అవియాస్, హుస్సేన్‌లను పోలీసులు అరెస్టు చేశారు. పరారీలో ఉన్న లడ్డు, స్వప్న కోసం పోలీసులు గాలిస్తున్నారు.


# ఢిల్లీలో కుప్పకూలిన భవనం

## – నలుగురు మృతి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఢిల్లీలోని ముస్తఫాబాద్ ఏరియాలో శనివారం తెల్లవారుజామున నాలుగు అంతస్తుల భవనం కుప్ప కూలింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. శిథిలాల కింద దాదాపు రెండు డజన్ల మంది చిక్కుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటివరకు కనీసం 14 మందిని రక్షించామన్నారు. శిథిలాల కింద మరింత మంది ఉండే అవకాశం ఉన్నట్లు- తెలిపారు. ఘటన స్థలంలో పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందం, అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి సహాయక చర్యలు చేపట్టాయి. ఈ ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఎస్ఎల్బీసీలో డేంజర్ జోన్‌కు చేరిన సహాయక చర్యలు..




**అచ్చంపేట : ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
దోమలపెంట శ్రీశైలం ఎడమగట్టు సొరంగంలో ప్రమాద సంఘటన ప్రాంతంలో సహాయకచర్యలు కొనసాగుతున్నాయి. టన్నెల్‌లో గల్లంతైన ఆరుగురి కోసం కేంద్ర, రాష్ట్ర విభాగాలకు చెందిన రెస్క్యూ సిబ్బంది 56 రోజులుగా సహాయక చర్యలు చేపడుతున్నారు. అయితే సొరంగంలో చివరిదశకు సహాయక చర్యలు వెళ్లగా మిగిలిన ప్రదేశంలో సహాయక చర్యలకు ప్రమాదకరంగా మారాయి. అక్కడికి వెళ్లడానికి అవకాశం లేకుండా పోయింది.ప్రమాదం జరిగిన ప్రదేశంలో చివరనా 45 మీటర్ల వద్ద డేంజర్ జోన్ అంటూ కంచె ఏర్పాటు చేసి సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. డేంజర్ జోన్‌లో మిగిలిన ఆరుగురి మృతదేహాలు ఉంటాయని భావిస్తున్నారు. టన్నెల్ లోపల 13.730 కిలోమీటర్ల నుంచి 19.800 కిలోమీటర్ల వరకు కన్వేయర్ బెల్టును పునరుద్ధరించి లోపలి నుంచి మట్టి, బురద, టీబీయం మీషన్ కటింగ్ పరికరాలను బయటకు తరలించారు. డేంజర్ జోన్ ప్రదేశం నుంచి భారీగా పేరుకుపోయిన మట్టి, బురదను కన్వేయర్ బెల్టుద్వారా తరలిస్తున్నారు. ఆ ప్రదేశంలో ఇంకా కొద్దిపాటి బండరాళ్లు, మట్టి, స్టీల్ పరికరాలు ఉండడంతో వాటిని తొలగించారు. లోపలి ఊటనీరు భారీగా వస్తోంది. వస్తున్న నీటిని వస్తున్నట్లుగా భారీ సామర్థ్యంగల మోటర్ల ద్వారా బయటకు తరలించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది. డేంజర్ జోన్ వరకు రెండు, మూడు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి చేయనున్నారు. డేంజర్ జోన్ ఆవతల పరిస్థితి ఏమిటనేది ప్రభుత్వ నిర్ణయం బట్టి ఉంటుంది. టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి శనివారం టన్నెల్ లోపలికి సహాయక చర్యలు పరిస్థితి గమనించారు.

# నారా చంద్రబాబు నాయుడు: ఆధునిక ఆంధ్రప్రదేశ్‌కు మార్గదర్శి


ఈ రోజు, ఏప్రిల్ 20, 2025, నారా చంద్రబాబు నాయుడు గారు తన 75వ జన్మదినాన్ని జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా, ఆయన జీవిత ప్రయాణం, నాయకత్వం, మరియు అభివృద్ధి పట్ల ఆయన చూపిన అంకితభావాన్ని గుర్తు చేసుకుంటూ, ఈ సంపాదకీయాన్ని మీ ముందుకు తీసుకువస్తున్నాం.

**ప్రారంభ దశ:** విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లోకి ప్రవేశం

1950లో చిత్తూరు జిల్లా నారవరిపల్లిలో జన్మించిన చంద్రబాబు నాయుడు గారు, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో విద్యార్థి నాయకుడిగా తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించారు. 1978లో కాంగ్రెస్ పార్టీ తరఫున చంద్రగిరి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికై, 28 ఏళ్ల వయస్సులో రాష్ట్ర పిన్న వయసు ఉన్న ఎమ్మెల్యేగా గుర్తింపు పొందారు. 30 ఏళ్లకే మంత్రిగా బాధ్యతలు చేపట్టి, ఆర్కైవ్స్, సినిమాటోగ్రఫీ, సాంకేతిక విద్య వంటి శాఖలను నిర్వహించారు.

**తెలుగుదేశం పార్టీలో కీలక పాత్ర**

1982లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరిన చంద్రబాబు నాయుడు, 1985లో పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. పార్టీ నిర్మాణంలో ఆయన చూపిన నైపుణ్యం, 1984లో ఎన్టీఆర్‌ను పదవి నుండి తొలగించేందుకు జరిగిన ప్రయత్నాన్ని అడ్డుకోవడంలో ఆయన పాత్ర, పార్టీ లోపల ఆయనకు విశేష స్థానం కల్పించాయి. ముఖ్యమంత్రిగా అభివృద్ధి మార్గదర్శి 1995లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నాయుడు, హైదరాబాదును ఐటీ హబ్‌గా అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారు. HITEC City, Genome Valley వంటి ప్రాజెక్టులు ఆయన నాయకత్వంలో ప్రారంభమయ్యాయి. ఆయన పాలనలో ఆంధ్రప్రదేశ్, %జుఖంవ శీట ఐశీఱఅస్త




దీబంఱఅవం%లో దేశంలో ముందంజలో నిలిచింది.

**జాతీయ రాజకీయాల్లో ప్రభావం**

1996లో యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా బాధ్యతలు చేపట్టి, దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. 1999లో ఎన్డీఏకు అంశాల ప్రాతిపదికన మద్దతు అందించి, కేంద్రంలో కీలక పాత్ర పోషించారు. ఆయన నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ 29 ఎంపీ సీట్లు గెలుచుకుంది.

విపక్ష నాయకుడిగా పదేళ్లు 2004లో ఎన్నికల్లో ఓటమి అనంతరం, 2014 వరకు విపక్ష నాయకుడిగా పనిచేశారు. ఈ కాలంలో పార్టీ పునర్నిర్మాణం, ప్రజల సమస్యలపై పోరాటం కొనసాగించారు.

2014లో తిరిగి అధికారంలోకి 2014లో రాష్ట్ర విభజన అనంతరం, చంద్రబాబు నాయుడు గారు మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అమరావతి నగర నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు ఆయన చూపిన పట్టుదల, అభివృద్ధి పట్ల ఆయన చూపిన అంకితభావం ప్రశంసనీయం.

**2019లో ఓటమి, 2024లో ఘన విజయం**


2019లో ఎన్నికల్లో ఓటమి ఎదుర్కొన్న చంద్రబాబు నాయుడు గారు, 2024లో తిరిగి ఘన విజయం సాధించి, నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఈసారి ఎన్డీఏలో భాగంగా 164 సీట్లు గెలుచుకుని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఓడించారు. అమరావతిని రాజధానిగా పునర్నిర్మించేందుకు కృషి చేస్తున్నారు.

సారాంశం నారా చంద్రబాబు నాయుడు గారు, తన నాయకత్వం, దూరదృష్టి, మరియు అభివృద్ధి పట్ల అంకితభావంతో ఆంధ్రప్రదేశ్‌ను ఆధునిక రాష్ట్రంగా తీర్చిదిద్దారు. ఆయన జీవితం, భవిష్యత్తు తరాలకు మార్గదర్శిగా నిలుస్తుంది. ఈ జన్మదినాన్ని ఒక శుభాకాంక్షలా కాక, ఓ విజన్‌కు సెల్యూట్‌గా చేసుకుందాం. భవిష్యత్తు తరాల నాయకత్వానికి మార్గం చూపిన మన చంద్రబాబు గారికి, జన్మదిన శుభాకాం

**వ్యాసకర్త**
**కండె వెంకట్**



# నిమ్స్ ఎమర్జెన్సీలో అగ్నిప్రమాదం.. భయంతో రోగులు పరుగులు



**హైదరాబాద్ ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నగరం నడిబొడ్డున ఉన్న నిమ్స్ ఆస్పత్రిలో శనివారం సాయంత్రం అగ్నిప్రమాదం సంభవించింది. నిమ్స్ ఎమర్జెన్సీ బ్లాక్‌లోని ఐదో అంతస్తులో మంటలు చెలరేగాయి. మంటలు ఇతర అంతస్తులకు వ్యాపించే అవకాశం ఉంది. అప్రమత్తమైన నిమ్స్ సిబ్బంది పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు యత్నిస్తోంది.ఇక మంటలు ఎగిసిపడడంతో తీవ్ర ఆందోళనకు గురైన రోగులు భయంతో పరుగులు పెట్టారు. రోగుల సహాయకులు కూడా తీవ్ర ఆందోళనకు గురయ్యారు. భారీ అగ్నిప్రమాదం కారణంగా ఆస్పత్రి ప్రాంగణంలో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. దీంతో రోగులకు ఊపిరాడక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# దుండగుల కాల్పుల్లో భారతీయ యువతి మృతి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కెనడాలో భారతీయుల వరుసగా హత్యకు గురవుతున్నారు. ఒట్టావా సమీపంలోని రాక్‌లాండ్ ప్రాంతంలో ఓ భారతీయుడు కత్తి పోట్లకు గురై మృతి చెందిన విషయం మరువక ముందే మరో భారతీయురాలు కాల్పుల్లో మృతి చెందింది. భారత కాన్సులేట్ తెలిపిన వివరాల ప్రకారం.. హమిల్టన్‌లోని కాలేజీలో చదువుతున్న హర్‌సిమ్రత్ రంధవా ఓ దుండగుడు కాల్పులో మృతి చెందింది. రంధవా బస్టాప్ వద్ద వేచి ఉండగా.. రెండు కార్లలో వచ్చిన ఇద్దరు దుండగులు ఒకరిపై ఒకరు కాల్పులు జరుపుకున్నారు. అయితే, అందులోని ఓ బుల్లెట్ మిస్ అయ్యి రంధవాకు తగిలింది. ఘటనపై సమాచారమందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని, బాధితురాలిని ఆసుపత్రికి తరలించారు. అయితే, ఆమె అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు- వైద్యులు ధ్రువీకరించారు. హర్‌సిమ్రత్ రంధవా మతిపై భారత కాన్సులేట్ దిగ్భ్రాం÷-రతి వ్యక్తంచేసింది. మృతురాలి కుటు-ంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని, అవసరమైన సాయం అందిస్తామని హామీ ఇచ్చింది.

# గాజాలో ఆగని దాడులు!

## –గత 48గంటల్లో 90మందికి పైగా మృతి

**గాజాఏప్రిల్ 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గాజాపై ఇజ్రాయిల్ మారణకాండ కొనసాగుతునే వుంది. గత 48 గంటల్లో 90మందికి పైగా పాలస్తీనియన్లు మరణించారని గాజా ఆరోగ్య శాఖ వర్గాలు శనివారం తెలిపాయి. వీరిలో మహిళలు, పిల్లలే అధిక సంఖ్యలో ఉన్నారు. మానవతా జోన్‌గా ప్రకటించిన ప్రాంతంలో ఆశ్రయం పొందుతున్న వారు కూడా మరణించిన వారిలో వున్నారని ఆస్పత్రి సిబ్బంది తెలిపారు. ఖాన్‌యూనిస్ నగరంలో 11మంది



మరణించారు. వీరిలో చాలా మంది అల్ మావసి ఏరియాలో వేసిన శిబిరంలో తల దాచుకున్నవారే. రఫా నగరంలో వేర్వేరుగా జరిగిన దాడుల్లో నలుగురు మరణించారు. గత రాత్రి జరిగిన వైమానిక దాడుల్లో 15మంది ప్రాణాలు కోల్పోయారు. గాజావ్యాప్తంగా దాడులను ఉధృతం చేస్తామని హెచ్చరించిన ఇజ్రాయిల్ ఇప్పటికే పలు భద్రతా జోన్‌లను ఆక్రమించింది. గత ఆరు వారాలుగా గాజాలోకి ఆహారం, ఇతర నిత్యావసరాలు రాకుండా అడ్డుకుంటోంది. దీంతో అక్కడ పరిస్థితులు అత్యంత దుర్భరంగా వున్నాయి. వేలాదిమంది పిల్లలు పోషకాహార లోపం బారిన పడ్డారని సహాయక సంస్థలు ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి..




# యాదాద్రిలో పేద భక్తులకు

# సౌకర్యాలు లేక ఇబ్బందులు

- బస్సు దిగినప్పటి నుంచి దర్శనం వరకు అన్ని అడ్డంకులే
- ఆర్టీసీ బస్సు ఉండాల్సిన బస్టాండ్ లో కార్లు పార్కింగ్
- వృద్ధులు, చిన్నపిల్లల కోసం ఏర్పాటు చేసిన ఎస్కలేటర్ ఎక్కడ..
- వీఐపీల సేవలో తరిస్తున్న ఆలయ యంత్రాంగం






తయాదాద్రి,ఏప్రిల్ 18 ( నీలగిరి ఎక్స్ ప్రెస్

యాదాద్రి పునర్నిర్మాణం తర్వాత స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులను సమస్యలు వేధిస్తున్నాయి. యాదాద్రిలో బస్సు దిగినప్పటి నుంచి స్వామివారి దర్శనం వరకూ అడుగడుగునా అడ్డంకులే ఎదురవుతున్నాయి. ఆలయంలో నీళ్ళు, నీడ లేక భక్తులు ముప్పుతిప్పలు పడుతున్నారు. కనీస వసతులు లేక భక్తులు అవస్థలు పడుతున్నారు. యాదాద్రి పునర్నిర్మాణం తర్వాత స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులను సమస్యలు వేధిస్తున్నాయి. యాదాద్రిలో బస్సు దిగినప్పటి నుంచి స్వామివారి దర్శనం వరకూ అడుగడుగునా అడ్డంకులే ఎదురవుతున్నాయి. ఆలయంలో నీళ్లు, నీడ లేక భక్తులు ముప్పుతిప్పలు పడుతున్నారు. కనీస వసతులు లేక భక్తులు అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన శ్రీ యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం తర్వాత స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు వేలసంఖ్యలో తరలివస్తున్నారు. ఆలయ నిర్మాణం చేసినంత అట్టహాసంగా సౌకర్యాలు కల్పించడంలో అధికారులు దృష్టిసారించలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎండకాలం కావడంతో భక్తులను మరిన్ని సమస్యలు వేధిస్తున్నాయి. కొండపైన ఎక్కడా మరుగుదొడ్లతో పాటు మంచినీటి సౌకర్యమూ లేకపోవడం వల్ల దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండుటెండలో తాగునీరు లభించక అల్లాడుతున్నారు. శౌచాలయాలు కనిపించక కొండ దిగేవరకు ఉగ్గబట్టుకోవాల్సిన దుర్భర స్థితి ఏర్పడుతోంది. క్యూ కాంప్లెక్స్‌లో ఏర్పాటుచేసిన మరుగుదొడ్లలోనూ నీళ్లు రావడం లేదని భక్తులు చెబుతున్నారు. మరోవైపు వృద్ధులు, చిన్నపిల్లల కోసం ఏర్పాటు చేసిన ఎస్కలేటర్ పనిచేయడం లేదు. ప్రధానాలయ మాడవీధుల్లో సరిపడినన్ని మ్యాట్లు ఏర్పాటు చేయకపోవడంతో మండుటెండలో భక్తులు కాళ్లు కాలుతూనే దేవదేవుడి దర్శనం చేసుకుంటున్నారు.

**- ప్రశ్నిస్తే విలేకరుల పైనే దాడులు**

యాదాద్రి ఆలయ సిబ్బంది విషయానికి ఓస్తే భక్తులపై ఆలయ పోలీసు అధికారులు,మరియు ఇతర అధికారులు పెత్తనం చెలాయిస్తూ పేద భక్తులకు దర్శన భాగ్యం కల్పించడం లేదు వారి బంధువులకు తెలిసినవారికి డబ్బు ఉన్న వారికి ఒక రూలు పేద భక్తులకు ఒక రూలు ఇదేంటి అని ప్రశ్నిస్తే విలేకరుల పైనే దాడులు ఆలయం లో ఇలాంటి దుస్థితి ఉన్న ఎవరు పట్టించుకొని వైనం

**- యాదాద్రి ఆలయం పైన ఆర్టీసీ బస్సు ఉండాల్సిన బస్టాండ్ వద్ద కార్ల పార్కింగ్**

ఆలయం పైన తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సుల సౌకర్యం ఏర్పాటు చేసింది కానీ అది కొద్ది రోజుల వరకే ఇప్పుడూ అదే బస్టాండ్ పార్కింగ్ స్థలంల మరిపోయింది అయిన కూడా ఆలయ అధికారులు చర్యలు తీసుకోకుండా చూసి చూడనట్లు వదిలేస్తున్నరు

**- ఆలయం లో అడుగు అడుగున పేద భక్తులను దోచుకుంటున్న వైనం**

గుడి లో చెప్పుల దగ్గర నుండి భక్తుల ఫోన్ల వరకు ప్రతిదీ డబ్బుతోనే అమ్ముతున్నారు నిజానికి అస్సలు యాదాద్రి స్వామి వారి దర్శనం కూడా డబ్బు తోనే అమ్ముకుంటున్నారు దీని పై దేవదయ శాఖ మంత్రి ఎలాంటి చర్య తీసుకుంటారో వేచి చూడాలి.

















